నందిపేట్‌లో ముదిరాజ్ సంఘం సభ్యులకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆశన్నగారి జీవన్‌రెడ్డి

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

నందిపేట్, నవంబర్ 16: బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల కేంద్రంలోని పలు కుల సంఘాల సభ్యులు గురువారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ముదిరాజ్, పద్మశాలీ రాంనగర్, గౌడసంఘం, మత్స్యకార సంఘంతోపాటు వివిధ కుల సంఘాల సభ్యులు పార్టీలో చేరారు. అనంతరం ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనసాగించారు.

జిరాయత్ నగర్ మైనారిటీ యువకులు..

ఆర్మూర్ టౌన్, నవంబర్16: పట్టణంలోని జిరాయత్ నగర్ మైనారిటీ యువకులు బుధవారం రాత్రి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు, ప్రజలతో జీవన్‌రెడ్డి చిట్‌చాట్

ఆర్మూర్, నవంబర్16: ఆలూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామంలోని హోటల్ వద్ద టీ రైతులు, వృద్ధులతో కలిసి జీవన్‌రెడ్డి టీ తాగుతూ వారితో ముచ్చటించారు. ఆలూర్‌లో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలతో కలిసి చిట్ చాట్ చేశారు. ఆయన వెంట ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆలూర్‌లో రైతులు, ప్రజలతో చర్చిస్తున్న జీవన్‌రెడ్డి

జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి

ఆర్మూర్ టౌన్, నవంబర్ 16: పట్టణంలోని రాంనగర్ కాలనీలో గురువారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితాపవన్, స్థానిక కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, రంగన్న, ధోండి శ్యామ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఆర్మూర్‌టౌన్, నవంబర్16: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘాల నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఓకే వర్గానికి సహకరించడం ఎంత వరకు న్యాయమని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని, రానున్న రోజుల్లో ఆ పార్టీకి ఓటు వేయవద్దని కోరారు. కార్యక్రమంలో బీసీ కులస్తులు మందుల వంశీ, జక్కం శీవ, నరేశ్, బోట్ల, భాను, సురేశ్, కిశోర్, సత్య, ఆర్యన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఆర్మూర్‌టౌన్, నవంబర్16: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి గురువారం తెలిపారు. ఈనెల 10న ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అండర్-14 ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన టి.సుశాంత్, కె.కార్తీక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు ఈనెల 17, 18, 19 తేదీల్లో గద్వాల్ జోగులంబాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నందిపేట్/మాక్లూర్, నవంబర్ 16 : నందిపేట్, మాక్లూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నందిపేట్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు ఏడీఈ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఈవేదిక కొనసాగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలుంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

చీంరాజ్‌పల్లి గ్రామంలో వైద్యశిబిరం

నందిపేట్, నవంబర్ 16: మండలంలోని చీంరాజ్‌పల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. టీబీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. టీబీ సర్వే చేసి స్పూటం బాక్స్ సేకరించారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవన్న, పీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, భాస్కర్, ఆరోగ్య కార్యకర్తలు భారతి, పద్మావతి, సర్పంచ్, సెక్రటరీ కారోబార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపకారం చేసేందుకు వెళ్లి మృత్యు ఒడిలోకి..

- ఇసుక ట్రాక్టర్ బోల్తా.. ఒకరి మృతి

మాక్లూర్, నవంబర్16: ట్రాక్టర్ బోల్తాపడి మండలంలోని కల్లడి గ్రామానికి చెందిన మర్కంటి ముత్తెన్న(48) గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గుత్ప గ్రామానికి చెందిన సూర దేవన్న తన ట్రాక్టర్‌లో కల్లడి గ్రామ శివారులోని సొంతె చిన్న భూమన్నకు చెందిన పంట పొలం కింద ఉన్న వాగులో నుంచి ఇసుకను తెచ్చేందుకు వెళ్లాడు. ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకొని వస్తుండగా అదే గ్రామ శివారులో ఎత్తైన ప్రదేశంలో ట్రాక్టర్ ముందుకు వెళ్లలేదు. పక్కనే పంట పొలంలో ట్రాక్టర్‌తో పనులు చేస్తున్న కల్లడికి చెందిన డ్రైవర్ మర్కంటి ముత్తెన్నను పిలిచాడు. ట్రాక్టర్‌ను ముందుకు తీయాలని కోరాడు. దీంతో ముత్తెన్న వచ్చి ఇసుక ట్రాక్టర్‌ను ముందుకు తీసేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా ఇంజిన్ ముందు భాగం పైకి లేచి ట్రాలీపై బోల్తాపడింది. స్టీరింగ్‌పైన ఉన్న భూమన్న ట్రాలీ, ఇంజిన్ మధ్యలో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మాక్లూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య మర్కంటి సంగీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు అరుణ్, అజయ్ ఉన్నారని పేర్కొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్16: పట్టణంలోని ఏరియా దవాఖానలో పెర్కిట్, మామిడిపల్లి, హౌసింగ్‌బోర్డులోని పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశ వర్కర్లకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాల ప్రాంతాల్లో పనికి రాని కుండలు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. క్యాక్రమంలో ఆర్మూర్, గోవింద్‌పేట్, మామిడిపల్లి వైద్యాధికారులు ఆయేషా, మానస, శ్వేత, ఆర్మూర్ సబ్‌యూనిట్ అధికారి సాయి పాల్గొన్నారు.

FORMAT C-1
(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal Cases

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **PRASHANTH REDDY VEMULA RESIDENT OF H.NO.5-11, VELPUR VILLAGE AND MANDAL, NIZAMABAD. TELANGANA**
Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**
Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**
Name of Constituency : **019- BALKONDA**

I **PRASHANTH REDDY VEMULA** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**Hon'ble Spl. Judicial Magistrate of II Class Court, Armoor, Nizamabad District.**	**FIR No. 161/2018 TS Police Station Morthad, Nizamabad District Dt:23/11/2018**	**- Pending -**	**Sec.188 IPC Disobedience to order duly promulgated by public servant**

(B) Details about cases of conviction for criminal offences

Name of court & date(s) of Orders (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
- Nill -	- Nill -	- Nill -